# బీజేపి ప్రధాన మంత్రిత్వ అభ్యర్థి శ్రీ నరేంద్ర మోడీ గారికి కాశ్మీరీ పండితులు వారి దేశాంతరవాసం 25 సంవత్సరాలకు చేరిన సందర్భముగా జనవరి 19, 2014 నాడు క్రొత్త ఢిల్లీలో సమర్పించిన వినతి పత్రం

గౌరవనీయులైన అయ్యా,

మీరు ఎంతో పని భారంలో మునిగి తెలుతున్నప్పటికీ మమ్ములను కలిసి మాతో మాట్లాడేందుకు సమయం కేటాయించినందుకు మీకు మా కృతజ్ఞతలు.

కాశ్మీరులో భారత దేశ పాలన కొనసాగుతున్నది అన్న ఆలోచనకు ఏదో ఒక రూపంలో సవాళ్ళు ఎదురవుతూనే ఉన్నాయి. పూర్తీ కాశ్మీరు హిందూ అల్పసంఖ్యాకులను విచ్చిన్నం చేయడం నుండి మనము దీనిని గ్రహించవచ్చు. ఈ మతం చిన్న చూపునెదుర్కోవడంతో, గతంలో కూడా వలసలు జరిగాయి, కానీ1990లో *మత సామరస్య, ప్రజాస్వామ్య, స్వతంత్ర్య భారత దేశంలో* జరిగిన సామూహిక వలస చాలా బాధాకరమైనది.

హిందూ అల్పసంఖ్యాకులను గురిపెట్టి చంపడం సామూహిక వలసకు దారితీసి ఆ ప్రాంత జనాభా లెక్కలను తారుమారు చేసింది, ఒక మతం వారిని లేకుండా చేసింది, దీని పూర్తీ వివరాలు అందుబాటులో ఉన్నాయి, అంతేగాక ఈ సంఘటనను జూరిక్ లోని అంతర్జాతీయ న్యాయమూర్తుల కమిషన్, హోం విభాగానికి చెందిన పార్లమెంటరీ స్టాండింగు కమిటీ, జాతీయ మానవ హక్కుల సంఘం లాంటి ప్రఖ్యాత సంస్థలు గుర్తించాయి.

ఇన్ని జరిగినప్పటికీ ఈ పునాదుల వినాశంపై గానీ, కాశ్మీరులో మతతత్వ భారత వ్యతిరేక తిరుగుబాటుదారులపై గానీ ఒక కమిషన్ నుగానీ విచారణనుగానీ ఇప్పటికి ఆదేశించలేదు. నిజ నిర్ధారణ మండలిని కూడా వేయక పోవడం విశేషం.

కేంద్రంగానీ, రాష్ట్ర ప్రభుత్వం గానీ నిర్వాసితులైన కాశ్మీరి ప్రజలను తిరిగి రప్పించేందుకు, వారి హక్కులను తిరిగి పొందే అవకాశాన్ని ఇచ్చేందుకు ఒక్క స్పష్టమయిన విధానాన్ని కూడా తయారు చేయలేదు, ప్రధాన మంత్రి ప్రతిపాదించిన ప్యాకేజిలో కూడా నిర్వాసితులైన హిందువులను తిరిగి తీసుకురావడం వలన కలిగే రాజకీయ దృక్పదంపై ఒక్క పదము కూడా లేదు. విడివిడిగా తిరిగి రావాలనేది వేర్పాటు వాదుల వ్యూహం అందువలన దానిని మేము తిరస్కరిస్తున్నాము.

హిందూ అల్పసంఖ్యాకులను భౌతికముగా నిరాశ్రయులను చేయడమే కాకుండా, వారిని కాశ్మీరు నాగరికతనుండి పూర్తిగా తొలగించడానికి సన్నాహాలు ముమ్మరంగా జరుగు తున్నాయి. ప్రాచీన సంస్కృతికి సంబంధించిన ప్రసిద్ధి

చెందిన శంకరాచార్య కొండలు, హరి పర్వతము అనే ప్రాంతాల పేర్లను చట్ట వ్యతిరేకముగా మార్చారు. దేవాలయాలు, గుడులకు సంబంధించిన ఆస్తులను ప్రైవేటు వ్యక్తులే కాకుండా ప్రభుత్వం కూడా ప్రజా ప్రయోజనాల పేరుతో దురాక్రమణం చేసింది.

ఇంకా విషాదకరమైన విషయం ఏమిటంటే మతాతీత వాదులము అని చెప్పుకొనే రాజకీయ, సామాజిక సంస్థలు అన్నీ వీటిపై మాట్లాడడం లేదు. నిర్వాసితులైన పూర్తివర్గాన్ని తిరిగి తీసుకొచ్చే విషయములో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మోసపూరితముగా వ్యవహరిస్తున్నాయని, అలా తిరిగి వచ్చిన వారికి భౌతిక భద్రత, సరైన ఆర్థిక వనరులు కల్పించడములో నెలకొన్న ఉదాసీనత నుండి మనము అర్థం చేసుకోవచ్చు.

మధ్య యుగాలలో ఔరంగజేబు ఇటువంటి అన్యమత ద్వేషంను ప్రోత్సహించినపుడు పండిట్ కృపా రాం దత్తా గారి నాయకత్వంలోని బృందం పూజ్యులైన గురు తెఘ్ బహదూర్ మహారాజ్ గారిని కలిసి వారి తరపున చొరవ తీసుకోవాలని 1674 ప్రాంతంలో అడిగారు.

మరలా ఆఫ్ఘన్ పాలనకు వ్యతిరేకముగా తిరుగుబాటుచేసిన బీర్బల్ ధర్ నాయకత్వంలోని బృందం19 శతాబ్దం మొదట్లో మహారాజా రంజిత్ సింగు దగ్గరకు వెళ్లి కాశ్మీరుకు విమోచనం కలిగించాలని కోరతే, 1819 నాటికి ఆఫ్ఘన్ నిరంకుశ పాలన ముగిసింది.

ఈ సమావేశాన్ని వాటి కొనసాగింపుగా చూస్తున్నాము, అందులోనూ ముఖ్యంగా మొత్తం దేశం దుష్పరిపాలన, అనుచితమైన రాజకీయ పాలనను అంతమొందించడానికి మీపై నమ్మకం పెట్టుకొన్న ఈ తరుణంలో. దీనిని సాధించడానికి కావాల్సిన కృషిని గుర్తిస్తూ, మా సేవలను మీ ముందు ఉంచుతున్నాము, వాటిని మీకు తోచిన విధముగా వాడుకోవచ్చు.

కాశ్మీరును “ప్రాచీన నాగరికతకు, ఆధునిక జాతికి ప్రతీక’ గా తీర్చిదిద్దేందుకు మీ శ్రద్ధ, పరిశీలన, కృషిని కోరుతున్నాము.

గౌరవముతో,

నిర్వాసిత కాశ్మీరీ పండిట్ సమాజం తరపున

డాక్టర్ కే ఎన్ పండిత